

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 6 డిసెంబర్ 2024 8 పేజీలు



# ప్రజాభిప్రాయానికి అనుగుణంగా సమగ్ర నివేదిక

## - బీసీ డేడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు

## - స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల దామాషాపై విజ్ఞాపనలు స్వీకరణ



**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల నుండి అభ్యర్థనలు స్వీకరించేందుకు వీలుగా ఏర్పాటైన బీసీ డెడికేటెడ్ కమిషన్ గురువారం జిల్లా కార్యాలయంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ జరిపింది. కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావు, కార్యదర్శి బి.సైదులు ఆయా కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి రాతపూర్వకంగా విజ్ఞాపనలను అభిప్రాయాలు తెలుసుకున్నారు. నాయి బ్రాహ్మణ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, బీసీ సంక్షేమ సంఘం, ముదిరాజ్, మేదరి, పూసల సంఘం, వడ్డెర సంఘం, చేతివృత్తుల, కుల సంఘాలు, కుమ్మరి, యాదవ, రజక, వీరభద్రీయ, నకాషీ, వాల్మీకి, ముస్లిం మైనారిటీ, దూదేకుల, బాగ్బాన్, మేర, గాండ్ల తేలికుల, మత్స్య సహకార తదితర సంఘాల ప్రతినిధులు తమతమ కులాలవారి ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, రాజకీయ స్థితిగతులను కమిషన్ చైర్మన్ కు వివరిస్తూ విజ్ఞాపనలను సమర్పించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనాలు వెళ్లదీస్తున్న తమకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, ఇప్పటివరకు స్థానిక సంస్థలలో స్థానం లేని కులాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించేలా ప్రతిపాదించాలని, నాయిబ్రాహ్మణ వృత్తికి (మిగతా 2లో)

## రుణాలు లక్ష్యాలనుగుణంగా

# మంజూరు చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

స్వల్ప కాలిక, దీర్ఘకాలిక ఋణాలు లక్ష్యాలనుగుణంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో, రెండవ త్రైమాసిక బ్యాంకర్ల జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక, మౌలికసదుపాయాల ఋణాలు, ఏం.ఎస్.ఏం.ఈ., విద్యా ఋణాలు, గృహ రుణాలు, స్వయం సహాయక బృందాలకు ఋణాలు, ఇతర ప్రాధాన్యత పథకాలకు సంబంధించిన వాటిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ త్రైమాసికంలో సాధించిన ప్రగతి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి (మిగతా 2లో)




## సర్వే డేటా ఎంట్రీలో 2లో

# వార్డ్ నెంబర్లను సరిచేయాలి

**సూర్య, కామారెడ్డి బ్యూరో**





# పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## - పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సూర్య నిజామాబాద్ బ్యూరో**



పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు.పట్టభద్రుల ఓటరు అవగాహన సదస్సులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని పట్టభద్రులతో సమావేశమే ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతు ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు. 317 G.O సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని అన్నారు. పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి (మిగతా 2లో)




## వంట చేస్తున్న వ్యక్తులు

# పరిశుభ్రత పాటించాలి



**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వంట చేస్తున్న వ్యక్తులు పరిసరాల పరిశుభ్రత పాటించాలని జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ సంస్థ డైరెక్టర్ వెంకటలక్ష్మి అన్నారు. కామారెడ్డి అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాల నందు న్యూట్రిషన్ ఫుడ్ సేఫ్టీ హెల్తీ ఫుడ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా (మిగతా 2లో)

# ప్రజాభిప్రాయానికి అనుగుణంగా సమగ్ర నివేదిక

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రమాదకరంగా పరిణమించిన కార్పొరేట్ సంస్థలను నియంత్రిస్తూ తమకే పేటెంట్ హక్కులు కల్పించాలని, పూసల జాతిని ఎంబీసీ జాబితాలో చేర్చి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని, చేతివృత్తులు, కుల సంఘాలను ఏ, బి, సి, డి వర్గీకరణ చేస్తే మేలు జరుగుతుందని కోరారు. బీసీలకు రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయాలని, మేదరి కులస్తులను ఇతర రాష్ట్రాల తరహాలో తెలంగాణాలో కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలని, ముస్లిం మైనార్టీలకు జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో 12.5 శాతం రిజర్వేషన్ వర్తింపజేయాలని, బాగ్బాన్ కులానికి గుర్తింపు కల్పించాలని ఆయా సంఘాల ప్రతినిధులు కమిషన్ కు విజ్ఞాపనలు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీ.సీ రిజర్వేషన్లు ఎలా ఉండాలనే దానిపై రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటయ్యిందని తెలిపారు. ప్రత్యేకించి గ్రామపంచాయతీలో వార్డులో జిల్లా, మండల పరిషత్ లలో ఎంత శాతం రిజర్వేషన్ ఉండాలో పేర్కొనే విషయమై కమిషన్ ఏర్పాటయ్యిందని చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ జిల్లాలలో కుల సంఘాలు, వ్యక్తులు, సంస్థలతో అభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతున్నదని, ఇప్పటివరకు 8 ఉమ్మడి జిల్లాలలో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో కూడా ప్రజాభిప్రాయ సేకరణ జరిపిన అనంతరం అన్ని అంశాలను కూలంకశంగా పొందుపరుస్తూ సమగ్ర నివేదిక సమర్పిస్తామని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా బీసీల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఉండాలనే అంశంపై ఎక్కువ మంది వారి విజ్ఞాపనలు అందించారని, కులాలను ఏ, బి, సి, డి గా వర్గీకరణ చేస్తే ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయాన్ని వెలుబుచ్చారని అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఇప్పటివరకు ప్రాతినిధ్యం లేని కులాలకు అవకాశాలు కల్పించాలని విజ్ఞాపనలు సమర్పించినట్లు చైర్మన్ వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, కామారెడ్డి జెడ్పి సీఈఓ చందర్ రాథోడ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అధికారి రమేష్ తదితరులు ఉన్నారు.

# సర్వే డేటా ఎంట్రీ లో వార్డ్ నెంబర్లను సరిచేయాలి

**- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ లో వార్డ్ నెంబర్లను సరిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ నుండి ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, ఆర్డీఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ లో వార్డ్ నెంబర్లను తప్పుగా నమోదు చేయడం జరిగినట్లు గుర్తించడం జరిగిందని, ఓటరు జాబితా ప్రకారం ఇంటి నెంబర్ ల ప్రకారం వార్డ్ నెంబర్ వేయడం లను ఈ రోజు లోగా సరిచేసుకొని, సాఫ్టువేర్ అందుబాటులోకి రాగానే సరిచేయాలని తెలిపారు. ఇందుకు పంచాయతీ సిబ్బంది సిద్ధంగా ఉండాలని, వార్డ్ నెంబర్లను సరిచేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ వార్డ్ లోని నెంబర్లను కూడా సరిచేసుకోవాలని అన్నారు. గ్రాడ్యుయేట్, టీచర్ల నియోజక వర్గం లోని పెండింగులో ఉన్న దేర్సఖాస్తులను పరిశీలించి ప్రాసెస్ చేయాలని తహసీల్దార్లు, ఈఆర్ఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఎస్ఆర్ క్రింద ఫారం 6,7,8, లు లాగిన్ లో ఉన్న వాటిని తహసీల్దార్లు, ఆర్డిఒ లు ఆయా ఫారాలను ప్రాసెస్ చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, సీపీఓ రాజారాం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం శరీరానికే మనసుకు కాదు..!

**- ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం**

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి లోప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి మండల భవిత కేంద్రంలో ముఖ్య అతిథి మండల ఎంపీడీవో అతినరపు ప్రకాష్ మాట్లాడుతూ వికలాంగత్వం శరీరానికి సంబంధించింది కానీ మనసుకు సంబంధించింది కాదు అని తెలిపారు. వారిని బాగా చదివిస్తే ఉన్నత స్థాయిలో ఉంటారు. వివిధ రంగాలకు చెందిన దివ్యంగా ప్రముఖులు లూయిస్ బ్రెయిలీ, స్టీఫెన్ హాకింగ్, హెలెన్ కెల్లర్ లాంటివారు ఎన్నో అద్భుతాలు సృష్టించారు. అదేవిధంగా మీ పిల్లలు బాగా చదివినట్లయితే మంచి స్థానంలో ఉంటారు వారి బాధ్యతను మీరు తీర్చవలసిన అవసరం ఉంది , నా కొడుకు వికలాంగుడు అని మీరు బాధపడవద్దు వారికి అవకాశం ఇస్తే వికలాంగుడు కూడా సకలాంగుడు, అవుతాడు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ,ఐఈఆర్ పి వెంకటేశం మాట్లాడుతూ సమగ్ర శిక్ష సహిత విద్యలో కల్పిస్తున్నటువంటి రవాణా భత్యం, ఎస్కార్ట్ అలవెన్స్, ఉచిత ఫిజియోథెరపీ, ఉచిత ఉపకరణాలు వంటి సేవలను దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ అరుణ్ మాట్లాడుతూ మండలంలోని దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు అందరూ కూడా తమ పిల్లలకు ఉచిత ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవడం ద్వారా అంగవైకల్యంలో మార్పు సాధించవచ్చని తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథి మండల యంపిడోవో ప్రకాష్ వివిధ రకాల ఆట పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సి వో అశోక్ , సివో కాశిరాం , సీజీవీ శ్రీమతి పద్మ , దివ్యాంగుల పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# మానవాళికి ఆహారం అందించేదే నేల

**సూర్య, మోర్తాడ్**

మానవాళికి ఆహారం అందించే నేలను మనం సంరక్షించుకున్న రోజున అట్టి నేల భావితరాలకు ఆరోగ్యాకరమైన ఉత్పత్తుల్ని అందించగలదని మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. మట్టి నమూనాలా సేకరణ, నేల ఆరోగ్య సూచికలను ఎలా అర్ధం చేసుకోవాలనే అంశం పై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడారు. మండలం పరిధి సాగులో ఉన్న నేలల స్వభావన్ని, వాటి యాజమాన్య పద్ధతులు, తగిన పంటల సరళిని, యాసంగి పంట సాగులో పాటించాల్సిన మెలకువలను రైతులకు వివరించడం జరిగిందన్నారు. మృత్తిక అనేది సంక్లిష్టమైన ప్రకృతి వనరు అని తెలిపారు. దాన్ని ప్రకృతి మాత్రమే సృష్టించడం జరుగుతుందన్నారు. మానవాళి చర్యల పై నేల నాణ్యత స్వభావం ఆధారపడి ఉంటుందన్నారు. భూమి యొక్క పై పొర క్రమంగా క్షిణించడాన్ని మృత్తిక క్రమక్రయంగా పిలుస్తారన్నారు. దీనివల్ల వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత తీవ్రంగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి మనిషి పుట్టుక నుండి, మనిషి పోయేవరకు ఈ మట్టితోనే ఎనలేని బంధం ఉంటుందన్నారు. మట్టితో మనిషిది విడదీయలేని సంబంధమన్నారు. అలాంటి మట్టి నేలలను కాపాడుకోవడం మనుష్యులుగా మన భాద్యతగా అభివర్ణించారు. ముఖ్యంగా భూమి ఆరోగ్యం, మట్టిలో సూక్ష్మజీవుల ప్రాముఖ్యత, మట్టి సంరక్షణ, సేంద్రియ ఎరువుల వినియోగం పై పూర్తి స్థాయిలో రైతులకు అవగాహణ కల్పించినట్లు తెలిపారు. రైతులు అడిగిన సందేహాలకు సమాదానాలు ఇస్తూ ఒక్కో అంశం పై వివరణ ఇచ్చినట్లు హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత, లక్ పతి, మహేష్ తో పాటు రైతులు రాజేశ్వర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# వంట చేస్తున్న వ్యక్తులు పరిశుభ్రత పాటించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ఆమె మాట్లాడుతూ., పాఠశాలలో వంట చేస్తున్న వ్యక్తులు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఎప్పటికప్పుడు తాజా కూరగాయలు వండే విధంగా చూడాలని, వంట చేసే వ్యక్తులు చేతి గ్లావ్జులు, నోటి మాస్కులు, హెడ్ క్యాప్స్ వాడాలని అన్నారు. విద్యార్థులకు మంచి ఆరోగ్యాకరమైన భోజనం అందించేలా చూడాలని, అదేవిదంగా విద్యార్థులకు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని ఉపాధ్యాయులకు కోరారు. అలాగే విద్యార్థులు కూడా పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, మంచి విద్యను నేర్చుకోని జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోదించాలని అన్నారు. ఈ అవహాగన కార్యక్ర మం లో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**(మొదటి పేజీ తరువాయి)**

పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యా సుంకం పేరుతో లక్షల కోట్లు కూడా పెట్టి విద్య వ్యవస్థకు ఖర్చు పెట్టకుండా దానిని వేరే పద్దుకు మారుస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ట్రస్మా మైనారిటీ పాఠశాలలకు సంబంధించిన కరస్పాండెంట్స్ వచ్చి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ 272 మండలాలను తిరిగి అక్కడి సమస్యలను తెలుసుకున్నానని అన్నారు.ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరి హెల్త్ కార్డులాకై కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని అన్నారు.పట్టభద్రుల సేవే మార్గం అభివృద్ధి దేంగా వస్తున్నానని అన్నారు. కనీస వేతన చట్టం అమలకు కృషి చేస్తానన్నారు.గ్రంథాలయాల బలోపేతం చేస్తాను.. ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్న అని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్మా స్టేట్ స్పోక్స్ పర్సన్ జయసింహ గౌడ్, ట్రస్మా స్టేట్ జాయింట్ సెక్రటరీ రమణ రావు,నిజామాబాద్ జిల్లా ట్రస్మా ప్రెసిడెంట్ నిత్యానందం, ట్రస్మా వైస్ ప్రెసిడెంట్ జి అరుణ్, ట్రస్మానిజామాబాద్ అర్బన్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రస్మా నిజామాబాద్ అర్బన్ ట్రెజరీ నాగరాజ్, ట్రస్మా నిజామాబాద్ అర్బన్ వైస్ ప్రెసిడెంట్ నారా గౌడ్, మాకులూరు మండల ట్రస్మా జనరల్ సెక్రెటరీ నర్సాగౌడ్, మాకులూరు మండల ట్రస్మా ట్రెజరీ పృధ్వి, నరసింహా రావు, మురళి కృష్ణ, క్రాంతి, శ్రీనివాస్, జోసఫ్, కవిత,ట్రస్మా బాద్యులు పాల్గొన్నారు.

# ఋణాలు లక్ష్యాలనుగుణంగా మంజూరు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

సాధించవలసిన ప్రగతి లపై సమావేశంలో చర్చించడం జరిగిందని తెలిపారు. వార్షిక క్రెడిట్ ప్లాన్ 4695 కోట్లు కాగా సెప్టెంబర్ మాసాంతం వరకు 2030 కోట్లు ఋణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నిర్ణయించిన ప్రగతి సాధించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాబార్డ్ డి. డి.ఎం. ప్రవీణ్, భారత రిజర్వ్ బ్యాంక్ ఏ.జి.ఎం. రహమాన్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రవికాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పోరాటంలో భాగ్యస్వాములు కావాలి

**సూర్య, రెంజల్**



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటంలో మాదిగలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య అన్నారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామాలలో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వర్గీకరణ విషయంలో ఎన్ని అడ్డంకులు వచ్చిన, వర్గీకరణ వ్యతిరేక వాదులను అడ్డుకున్న, వర్గీకరణను మాత్రం అమలు చేసుకునేందుకై మాదిగ జాతి యావత్తు సిద్ధంగా ఉండాలన్నారు. వర్గీకరణ పోరాట ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలన్నారు. అనంతరం నూతన కమిటీనిలో అధ్యక్షులుగా నరేష్, ప్రధాన కార్యదర్శి రూపేష్, ఉపాధ్యక్షులు మహేష్, రవి ప్రసాద్, కోశాధికారి రవి, లతోపాటు కార్యవర్గ సభ్యులను, సహాయ కార్యదర్శిలను, సలహాదారులను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్, నవీన్, శ్రీకాంత్, శంకర్, రవితేజ, లక్ష్మణ్, భూమయ్య, శమ్, సతీష్ తదితరులు ఉన్నారు.

# దమ్ముంటే పోటీపడి అభివృద్ధి చేయాలి

## నియోజక వర్గం ప్రజలను మోసం చేసిన ఘనత మీదే...

### - డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ప్రయత్నం చేస్తుంటే దాని అభివృద్ధి చేస్తున్నాను గొప్పలు చెప్పడం సమంజసం కాదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు అన్నారు. గురువారం రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పత్రికల్లో పేయిడ్ ఆర్టికల్ వేయించుకోవడం, టీవీ ఛానల్ కు ఇంటర్వ్యూలు ఇవ్వడం కాదు ప్రజలకు చేసిన అభివృద్ధి చూయించు ముమ్మాటికి నువ్వు కామారెడ్డి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశావుప్రజా ఆగ్రహానికి నీ రూపురేఖలు మారకుండా చూసుకోచేసిన వాగ్దానాలు ఒకటి కూడా అమలు చేయలేదు ఇంటి వద్ద న్యాయవాద బృందాన్ని ఏర్పాటు చేసి కబ్జాలకు గురైన భూములను ఇప్పిస్తానని ప్రగల్భాలు పలికావు మరి ఎంతమందికి న్యాయం చేశావు దమ్ముంటే ముందు డిగ్రీ కాలేజ్ భూముల్లో జరిగిన కబ్జాల గురించి మాట్లాడుగ్రామ గ్రామాన వాడ వాడ ఫిర్యాదుల పెట్టెను పెట్టావు ఎంతమంది ఫిర్యాదు చేశారు ఎంతమందికి న్యాయం చేసావు అభివృద్ధి జరుగుతుంటే సహించలేక ప్రోటోకాల్ జగడం మొదలుపెట్టావ్ మళ్లీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదంటూ అబద్ధపు మాటలు మాట్లాడుతున్నావుపార్టీ మారే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్టానానికి సంప్రదింపులు చేసిన మాట వాస్తవం కాదా నీ ముఖ్య అనుచరులతో రహస్య సమావేశం నిర్వహించలేదాఅభివృద్ధి చేతకాని ఎమ్మెల్యే మాటలతో అభివృద్ధి చేస్తా అంటే కుదరదు నిధులతో అభివృద్ధి చేయాలిత్రాగునీటి కోసం అమృత్ నిధులు నీవు తీసుకువచ్చినవి కావు గత ప్రభుత్వ హయాంలో మంజూరు అయ్యి పెండింగ్ లో ఉంటే షబ్బీర్ అలీ గారు అధికారులను సమన్వయం చేసుకొని లోటుపాట్లను సరిదిద్దుకుంటూ రాష్ట్ర వాటా మున్సిపల్ వాటా నిధులు విడుదల చేయించి తాగు నీటి సమస్య తీర్చాలని పట్టుదలతో పనులు పూర్తి చేస్తున్నారు.మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించి జిల్లా ఇంఛార్జి మంత్రితో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, మరియు సెక్రటేరియట్ లో మెగా ప్రాజెక్టు వారిని మరియు అధికారులను సమన్వయం చేసి ప్రాజెక్టు పనులను ప్రారంభించారుగత ప్రభుత్వంలో పెండింగ్ లో వున్న సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు విడుదల చేయిస్తే చెక్కులను నేనే పంపిణీ చేస్తానని ముఖ్యమంత్రి కార్యాలయంలో సిగ్గు లేకుండా ధర్నా చేసి చెక్కులు పంపిణీ చేశావు ఇప్పుడు పత్రికల్లో నేనే మంజూరు చేయించాను అని బిల్డప్పులు ఇస్తున్నావు.మా నాయకుడు ఎవరు చెక్కులు పంపిణీ చేస్తే ఏముంది నియోజకవర్గ ప్రజలు లబ్ధి పొందాలి వారి సమస్యలు పరిష్కారం కావాలని కోరుకునే విశాల హృదయం గలనాయకుడు.అకాల వర్షాలకు కామారెడ్డి పట్టణం అతలాకుతలమైతే కనీసం వారిని పలకరించిన పాపాన పోలేదు భిక్కనూరు రామేశ్వరం పల్లి లో డబల్ బెడ్ రూమ్ లు నీట మునిగి ప్రజలు నిరాశ్రయులైతే వారిని హుటాహుటిన ఆశ్రయం కల్పించి వారిని ఆర్థికంగా కూడా ఆదుకున్నాడు మా నాయకుడు సంవత్సరం గడుస్తుంది ఇప్పటివరకు ఎన్ని కల్లాలు కట్టావు. ఎన్ని మోడల్ స్కూల్ కట్టావు. ఎన్ని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టావు. క్రీడాకారుల కోసం ఎన్ని స్టేడియాలు కట్టావు. నీ ఉపాధి శిక్షణ కేంద్రం ఎక్కడ ఉంది. రైతు సేవ కేంద్రాలు ఎక్కడ. కె.పి రాజారెడ్డి ఫౌండేషన్ నిధులతో అభివృద్ధి చేస్తా అన్నావ్ దేశ విదేశాలలో ఉన్న దాతలతో నిధులు సమకూర్చి నువ్వు అభివృద్ధి పడ్డావా నియోజకవర్గమైతే నీవల్ల అభివృద్ధి కాలేదునువ్వు చేసిన అభివృద్ధి చెప్పుకుంటూ సభలు ఏర్పాటు చేయు ర్యాలీలు నిర్వహించూ గత సంవత్సరం నుండి కేంద్ర నిధులు అయితే తేలేదు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంది ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని ర్యాలీలు తీసి ఉన్న పరువు పోగొట్టుకుంటున్నావుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షు పండ్ల రాజు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్. కారంగుల అశోక్ రెడ్డి. ఐరేని సందీప్. తేజపు ప్రసాద్. బ్రహ్మానందరెడ్డి. రాజా గౌడ్. లక్కపతిని గంగాధర్. శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులల్లో పార్ట్ టైం ప్రతిపాదికన దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో పార్ట్ టైం ప్రతిపాదికన పిజిటి ఫిజికల్ సైన్స్ మరియు జూనియర్ లెక్చరర్ ఫిజికల్ సైన్స్ ఇంగ్లీష్ మీడియంలో బోదించుటకు బి.ఎడ్ మరియు పీజీ కలిగి ఉండి ఇంగ్లీష్ మీడియం బోధనలో అనుభవం ఉన్న వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ రఘు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ డేమో ప్రతిపాదికన సెలెక్ట్ చేయడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన వారు ఈనెల 7వ తేదీ శనివారం రోజు ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరుకావాలని ఆయన కోరారు. మిగతా వివరాలకు 9704550258, 9440898449,9849962199 నెంబర్లను సంప్రదించాలని ఆయన చెప్పారు

## రైలు పట్టాలపై బైక్ రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్యాయత్నం

**సూర్య-నవీపేట్:**



రైలుకు ఎదురుగా బైక్ పై వెళ్లి ఆత్మహత్యకు యత్నించిన సంఘటన మండల కేంద్రంలోని దర్యాపూర్ రైలు పట్టాలపై గురువారం చోటుచేసుకుంది స్థానికులు రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భీంగల్ కు చెందిన జగదీష్ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా నివాసముంటున్నరు. కుటుంబ కలహాల కారణంగా మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించుకొని నవీపేట్ లోని రైలు పట్టాలపై ద్విచక్ర వాహనంతో ఎదురుగా వస్తున్న సాయి నగర్ తిరుపతి వీక్లీ రైలును ఢీకొట్టే ప్రయత్నం చేయగా రైలు డ్రైవర్ అప్రమత్తమై రైలును ఆపి వ్యక్తిని ఆర్ పి ఎఫ్ పోలీసులకు అప్పగించారు . ఆర్పిఎఫ్ పోలీసులు విచారించగా కుటుంబ కలహాలతో ఆత్మహత్య యత్నించినట్లు తెలిపాడు. జగదీష్ కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, లింగంపేట్**



ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ ఆదేశానుసారం మండల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.గురువారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో కీసరి మంజులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. పోల్కంపేట్ గ్రామంతో పాటు కన్నాపూర్, మోతే,ఎల్లారం ,అయ్యపల్లి, పరుమల్ల,ఎక్కపల్లి, సజ్జన్పల్లి,కోమట్పల్లి, పోతాయిపల్లి, ఐలాపూర్,గ్రామాల్లో 41 మంది లబ్ధిదారులకు 41,లక్షల 4 వేల 756 రూపాయల కల్యాణ లక్ష్మి చెక్కులను ఇంటింటికి వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య,మనిగిరి నాగరాజు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, మండల యూత్ అధ్యక్షులు సుప్పాల రాజు, పోల్కంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాలి అజయ్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు సతీష్ పటేల్, తలారి సాయిబాబా,ఆర్కారి యాగమయ్య,కీసరి ఎల్లమయ్య,లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## జనాభా దామాషా ప్రకాశం ఎస్సి వర్గీకరణ జరగాలి

### - రాష్ట్రంలో మాదిగలు 65లక్షలు, మాలలు 30లక్షలు

### - మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ నాగేశ్వర్

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**




జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ తెడ్డు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ కులాల్లో మాదిగలు 65లక్షలు, మాలలు 30లక్షలు ఇతర ఉపకులాలు 5లక్షలు జనాభా ఉందని వెల్లడించారు. ఎస్సీ జనాభాలో దామాషా లెక్కల ప్రకారం వర్గీకరణ మాదిగలకు 10శాతం, మాలలకు 4శాతం మిగతా ఉపకులాలకు 1శాతం ఇవ్వాలని ఏకసభ్య కమిషన్ ఛైర్మెన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు నిజామాబాదు జిల్లా మాదిగ జాగృతి సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నట్టు నాగేశ్వరరావు తెలిపారు. తమ సంఘ ప్రతిపాదనను లిఖితపూర్వకంగా చైర్మన్ కు విజ్ఞప్తి చేస్తూ లెటర్ ను మెయిల్ ద్వారా పంపడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మాల, మాదిగ ఇతర ఉపకులాల పెద్దలు సామరస్యంగా చర్చించుకొని ఘర్షణకు వెళ్లకుండా వెళ్లకుండా పరిష్కరించుకోవాల్సిన ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మాల కుల సంఘాలు రిజర్వేషన్ ఫలాలు 59 కులాలకు జనాభా ప్రకారం అందే విధంగా పంపకదరానికి సహకరించాలని విజ్ఞప్తి ఆయన విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగం అంటేనే రాష్ట్ర, దేశ పౌరులందరి సమస్త రంగాలలో సమాన వాటాగా ఆయన స్పష్టం చేశారు. చదువుకున్న విద్యావంతులు, మేధావులు సామాజిక న్యాయంగా ఎస్సి వర్గీకరణ అయ్యే దిశగా ఆలోచన చేసి సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. విలేకరుల సమావేశంలో మాదిగ జాగృతి సంఘం సెంట్రల్ కమిటీ సభ్యులు భాగేంద్ర మహారాజ్, గడ్డల రమేష్, రాజు, సంతోష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై హింస వేధింపులు అరికట్టాలి

### - స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు సోలంకి రవళి

**సూర్య, లింగంపేట్**




మహిళలలపై హింస వేధింపులను ముక్తకంఠంతో ప్రతి ఒక్కరు అరికట్టాలని ఇన్స్ ఫైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు సోలంకి రవళి అన్నారు.ఆమె గురువారం లింగంపేట్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ మానవ అక్రమ రవాణా, మహిళలు బాలికలపై జరుగుతున్న హింస వేధింపులను అరికట్టలేక పోతున్నామని పేర్కొన్నారు. ఒకప్పుడు మహా నగరాలకు పరిమితమైన మాదకద్రవ్యాల వినియోగం నేడు పట్టణాలకు మండలాలకు గ్రామాల్లోకి వచ్చిందన్నారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత తమ ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు.ఇలాంటి వ్యసనాల వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని పిల్లలు చెడు అలవాట్లకు వ్యసనాలకు గురి కాకుండా తల్లిదండ్రులు నిరంతరం పిల్లలను పర్యవేక్షించాలని తెలిపారు.విద్యార్థులు తెలిసి తెలియని వయసులో ఆకర్షణ ఆనందం వ్యామోహంలో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారని అన్నారు. ఎక్కువ సమయం సామాజిక మాధ్యమంలో గడపకుండా చదువుపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కొనే విధంగా తల్లిదండ్రులు మనోధైర్యం నింపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ అధ్యాపకులు స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు

**సూర్య రెంజల్**



మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గం ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని బోధన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి పూలమాల, శాలువాతో సన్మానం చేపట్టారు. నూతనంగా బోధన్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులుగా కార్తీక్ యాదవ్ నియామకం కావడంతో పాటు రెంజల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా గైని కిరణ్ ఎంపిక కావడంతో ఎమ్మెల్యే ఆశీస్సులను తీసుకున్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంతో పాటు మండలాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని, పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాలని ఎమ్మెల్యే సూచించారని వారు పేర్కొన్నారు. వీరి వెంట బోధన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యజ్ఞేశ్ ఉన్నారు.

# కొండాపూర్ రైతు వేదికలో ప్రపంచ నేల దినోత్సవం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని కొండాపూర్ రైతు వేదికలో ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.ఈ.ఓ రజిత హాజరయ్యారు. రైతులకు భూమి సారాన్ని కాపాడటానికి అనుసరించాల్సిన పద్ధతులు గురించి వివరించారు.భూమి సారాన్ని కాపాడటం –ముఖ్య సూచనలు రజిత మాట్లాడుతూ, నేల నాణ్యతను పెంచడంలో సేంద్రీయ విధానాలు, మట్టి రక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలు. భూమి సారం తగ్గిపోవడం. వాతావరణంలో వాయు కాలుష్యం పెరుగడం.నేలలో మైక్రోబ్స్ నాశనం కావడం.వరి కొయ్యలను ప్రకృతి పద్ధతుల్లో పచ్చి ఎరువులుగా మార్చడం మేలు చేస్తుందని చెప్పారు. ఇది భూమికి కావలసిన పోషకాలను అందించడంలో ఉపయోగకరంగా ఉంటుంది.

**సేంద్రీయ ఎరువుల వాడకం:**

పచ్చి రొట్టె ఎరువుల వాడకం ద్వారా రసాయనిక ఎరువులపై ఆధారపడకుండా, భూమికి మంచి పోషకాలను అందించవచ్చని వివరించారు. దీని వల్ల భూమి నాణ్యత పెరిగి పంట దిగుబడులు కూడా మెరుగవుతాయి.

**మట్టి పరీక్షలు అవగాహన**

రైతులు తమ భూమి పంటల దిగుబడిని పెంచుకునేందుకు మట్టి పరీక్ష నమూనాలు తీసుకోవడం చాలా అవసరమని రజిత సూచించారు.మట్టి నమూనాలను సరిగ్గా సేకరించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.భూమిలో పోషక లోపాలను గుర్తించి, సరైన ఎరువుల వాడకం గురించి వివరించారు.రైతుల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో కొండాపూర్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు నేల పరిరక్షణ పద్ధతుల గురించి సాధించిన అవగాహన పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఏ.ఈ.ఓ రజిత చొరవ తీసుకుని, రైతుల కృషిని అభినందిస్తూ భవిష్యత్‌లో కూడా రైతులకు అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ భూమి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ పట్ల గ్రామస్థులు విశేషమైన అవగాహన కలిగి రైతు సమాజం ఆచరణలో పెట్టే విధానాలపై చర్చ జరిగింది...

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన నాయకులు

**సూర్య- బిక్కనూర్**



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా విజయం సాధించిన శ్రీరామ్ వెంకటేష్ ను గురువారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో యూత్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అందె దయాకర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,నరసింహారెడ్డి,దుంపల మోహన్ రెడ్డి, మద్దూరి రవి, సొసైటీ డైరెక్టర్ సాజిద్ ఉన్నారు

## ప్రజా పాలన విజయోత్సవాలలో పాల్గొన్న సుడా చైర్మన్

**సూర్య బాల్కొండ**



ఖమ్మర్ పల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన విజయవత్సవాలు కార్యక్రమానికి హాజరైన ప్రజా పాలన విజయోత్సవ బాల్కొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా రైతు ,మహిళా సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా పాలన విజయోత్సవ బాల్కొండ నియోజకవర్గం కోఆర్డినేటర్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో సాధించిన విజయాల గురించి మాట్లాడారు. అనంతరం మహిళా సమైక్య సంఘాలు తయారు చేసిన పిండి వంటలను అందరికి అందజేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.



## కాంట్రాక్టు ఫార్మసిస్ట్ యువతీ ఆత్మహత్య

**సూర్య కామారెడ్డి**



కాంట్రాక్ట్ ఫార్మసిస్ట్ ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి పట్టణంలో బుధవారం రాత్రి చోటుచేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని భూపుత్రమ్మ కల్యాణ మండపం వద్ద నివసించే శిరీష(28) బిచ్కుంద లో కాంటాక్ట్ ఫార్మసిస్ట్‌గా పని చేస్తోంది. ఆమెకు ఏడేళ్ల క్రితం వివాహం కాగా ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.రెండేళ్ల క్రితం భర్త బతుకుదెరువు కోసం సౌదీ వెళ్లాడు. కాగా బుధవారం రాత్రి ఆమె రేకుల షెడ్డులో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరాకు పోలీసులు కేసు నమోదు చేసి పట్టణ పోలీసులు తెలిపారు.

## మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య రెంజిల్**



ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నటువంటి ఇసుక ట్రాక్టర్ లను పట్టుకున్నట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు రెంజల్ మండలంలోని నీలా గ్రామం నుండి పేపర్ మిల్లు వైపుకు అర్ధరాత్రి సమయంలో అక్రమంగా వెళుతున్న టువంటి మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని తనిఖీ చేయ వారి వద్ద ఎటు వంటి అనుమతులు లేకపోవడంతో పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. తదుపరి చర్యలకై తాహసిల్దార్ కు అప్పగించనున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసింది

**సూర్య కామారెడ్డి**



బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బీజేపీ కార్యకర్తలు ఏడాది రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పట్టణంలోని పురవి ధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. CSI గ్రౌండ్ నుండి ప్రారంభం అయిన బైక్ ర్యాలీ కొత్త బస్ స్టాండు, నిజాం సాగర్ చౌరస్తా, కమాన్, స్టేషన్ రోడ్, పొట్టి శ్రీరాములు విగ్రహం, JPN విగ్రహం, పాంచ్ చౌరస్తా, పెద్దబజార్, ల మీదుగా దేవునిపల్లి వరకు కొనసాగింది.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 6 గ్యారెంటీ లు అని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 66 అబద్ధపు మాటలతో పబ్బం గడుపుతుంది తప్ప ప్రజాపాలన చేయటం లేదనీ అన్నారు. అధికా రంలోకి వచ్చిన నాటి నుండి కొత్తగా ఒక్క పించన్, ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వానికి సంబరాలు ఎందుకు అని ప్రశ్నించారు. ఒక్క లబ్దిదారుడికి కూడా సొంత ఇంటి కళ నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా నమూనా అని ప్రశ్నించారు. ఏడాది పాలన పూర్తిగా విఫలం అయ్యిందిఅని,రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసిందనీ అన్నారు. ప్రతిపక్షాలను తిట్టడం తప్ప యాడాది కాలంగా రేవంత్ రెడ్డి చేసింది యేమి లేదనీ అన్నారు.

## ఓటర్ నమోదు ప్రక్రియ 2025 కంప్యూటరికరణలో వేగం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని మండల అధికారులు తో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగవాన్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాలు సూచనలు చేసారు. 2025 ఓటర్ నమోదు ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తి చేయడంలో కంప్యూటరికరణ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ ప్రక్రియలో అప్లికేషన్ విచారణ గ్రాడ్యుటేట్ టీచర్ ఓటర్ నమోదు దశలన్నీ పూర్తిగా డిజిటల్విధానంలో నిర్వహించ బడుతున్నాయి.సమగ్ర కుటుంబ సర్వే డేటా సేకరణను కూడా కంప్యూట రికరణ ద్వారా వేగవంతం చేయాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఆయా శాఖలు సమన్వయం చేసి అన్ని వివరాలను త్వరగా పూర్తి చేసి, ఎన్నికల సంఘానికి అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ఎం ఆర్ ఓ అనిల్ కుమార్. ఎంపీడీఓ. రఘురామ్. మండల ప్రతేక అధికారులు పాలుగోన్నారు..

## ప్రపంచ నేల దినోత్సవం రైతువేదికలో రైతుల సమావేశం

**సూర్య రాజంపేట**



రాజంపేట రైతు వేదికలో ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి డివిజన్ వ్యవసాయ సంచాలకులు మండల ప్రత్యేక అధికారి అపర్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ, నేల సారాన్ని కాపాడే పద్ధతుల గురించి రైతులకు వివరించారు.వరి కొయ్యలు కాల్చవద్దని సూచించారు, ఎందుకంటే దానివల్ల భూమి సారం తగ్గడంతో పాటు వాయు కాలుష్యం కూడా జరుగుతుంది.పచ్చి రొట్టె ఎరువుల సాగు మరియు సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా నేల నాణ్యతను మెరుగుపర్చవచ్చని సూచించారు.మట్టి పరీక్ష నమూనాలు తీసే విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట ఏఈఓ శిల్ప, రైతులు, పాల్గొన్నారు...

## గెలుపుకు కృషి చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు

**సూర్య, భీమ్‌గల్**



ఇటివలే జరిగిన కాంగ్రెస్ యూత్ ఎలక్షన్లలో బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షుడుగా భీమ్‌గల్ మండలం గోన్ గొప్పుల గ్రామానికి చెందిన చెపూర్ చరణ్ ఎన్నికయ్యారు. నియోజకవర్గం యూత్ అధ్యక్షునిగా ఎన్నికైన చరణ్ ను నియోజకవర్గంలోని నాయకులు, యువకులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం యువకులు భారీ ర్యాలీ నిర్వహించి,పటాకులు కలుస్తూ సంబరాలు నిర్వహించారు.నా విజయం కోసం కృషి చేసిన ప్రతిఒక్కరికి చెపూర్ చరణ్ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే భీమ్‌గల్ మండలం యువజన అధ్యక్షుడుగా ముచ్కూర్ గ్రామానికి చెందిన బద్దం అవినాష్ గెలుపొందారు.బద్దం అవినాష్ కి ఈ గెలుపు వరుసగా రెండోది. ఈ సందర్భంగా తన గెలుపు కోసం కష్టపడినా ప్రతి యువకునికి, తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని చరణ్,అవినాష్ తెలిపారు.

## జూనియర్ కళాశాలలో నేడు, రేపు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు, రేపు జిల్లా స్థాయి సైన్స్, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డీఈఓ రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. వైజ్ఞానిక ప్రదర్శనలో 23 మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సుమారు 400 ప్రదర్శనలు చేయనున్నట్లు, సైన్స్ ప్రదర్శనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు.. కార్యక్రమంలో బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ ఎంఈఓలు నాగేశ్వరరావు, చందర్, వెంకన్న, పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు కుశాల్, తపస్ జిల్లా కార్యదర్శి సంతోష్, నరహరి, పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ అడ్వకేట్ సాయిప్రకాష్ దేశ్ పాండే గారి కుమార్తె వివాహం హైదరాబాద్ లోని కొంపల్లి (చంద్రారెడ్డి గార్డెన్) లో గురువారం ఘనంగా నిర్వహించారు. .ఈ వివాహ వేడుకలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతల శంకర్ నేత, మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వీరితో పాటు మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శకావత్ అలి, భిక్కనూరు సంజీవరెడ్డి, నాగం గోపికృష్ణ, సీనియర్ నాయకులు నాయిని సాయిరాం, గోవర్ధన్ తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య నాగిరెడ్డి పేట్**




నాగిరెడ్డి పేట్ మండలంలోని వివిధ గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను గురువారం పరిశీలించినట్టు ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు. మండలంలోని మాటూర్ , మాసాని పల్లి , జలాల్ పూర్ ,ఆత్మ కూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్టు ఆయన తెలిపారు. అనంతరం ఆయన పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆయన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లీకార్జున్ తదితరులున్నారు.